RNI NO : APTEL/2022/82921

# మహాన్ న్యూస్
నిజం మా నైజం
తెలుగు దిన పత్రిక

శనివారం 29 ఆగస్టు 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 357 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

# రేవంత్ రెడ్డికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది



- సీఎంకు బంగారు రాఖీ కట్టిన కొండా సురేఖ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన మంత్రులు కొండా సురేఖ, సీతక్క
- సీఎం రేవంత్‌రెడ్డికి బంగారు రాఖీ కట్టిన కొండా సురేఖ
- తాను అందరికీ సోదరినేనని వ్యాఖ్య

హైదరాబాద్

రక్షాబంధన్‌ను పురస్కరించుకొని మంత్రులు కొండా సురేఖ, సీతక్క సీఎం రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టారు. పరకాల వివాదం తర్వాత తొలిసారి ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లిన కొండా సురేఖ రేవంత్ రెడ్డికి బంగారు రాఖీ కట్టారు. ఆయనతో పాటు కుటుంబసభ్యులకూ రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా 'సీఎం రేవంత్ రెడ్డికి మూడోసారి రాఖీ కట్టా. సీఎం మనవడు, అల్లుడికి కూడా రాఖీ కట్టాను. - మిగతా3లో



# శాంతియుత పరిష్కారానికి ఇరుదేశాలు అంగీకారం

- భారత్–చైనా సరిహద్దు వివాదం
- సరిహద్దు ఒప్పందంపై భారత్–చైనా చర్చలు
- త్వరలోనే సానుకూల ఫలితాలు– భారతవిదేశాంగ శాఖ వెల్లడి
- సరిహద్దులను గుర్తించే ప్రక్రియలో వీలైనంత త్వరగా మంచి ఫలితాలు సాధించాలని ఇరుదేశాలు నిర్ణయించాయి

## రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా గట్టిగా
# వాదించండి

- నీటిపారుదలశాఖ సమీక్షలో సీఎం దిశానిర్దేశం
- అంతర్రాష్ట్ర నదీజలాల వివాదాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- సుప్రీంకోర్టు, సీడబ్ల్యూసీ, కేఆర్ఎంబీలో వాదించాల్సిన అంశాలపై సమీక్ష
- మహారాష్ట్ర, ఏపీతో వివాదాలపై అధికారులు, న్యాయవాదులు తెలంగాణ వైఖరిని స్పష్టం చేయాలని



హైదరాబాద్

అంతర్రాష్ట్ర జల వివాదాలపై వివిధ వేదికలపై రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా గట్టిగా వాదించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. సెప్టెంబరు 1న తుమ్మిడిహట్టిపై దిల్లీలో జరగనున్న అధికారుల భేటీ, సెప్టెంబరు 7న సీడబ్ల్యూసీ హైలెవెల్ కమిటీ సమావేశ ఎజెండాపై చర్చించినట్లు తెలుస్తోంది. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నీటిపారుదల శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. మహారాష్ట్ర, ఏపీతో వివాదాలపై అధికారులు, న్యాయవాదులు తెలంగాణ వైఖరిని స్పష్టం చేయాలని సీఎం సూచించినట్లు సమాచారం. సుప్రీంకోర్టు, కేంద్ర జలవనరుల సంఘం, కృష్ణా, గోదావరి నదీ జలాల నిర్వహణ బోర్డుల్లో ఉన్న వివిధ కేసులపై సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చర్చించారు. కేసులు ఏ దశలో ఉన్నాయి?, ఇతర రాష్ట్రాల వాదనలేంటి, తెలంగాణ ప్రయోజనాలు వంటి అంశాలపై సీఎం ఆరా తీసినట్లు సమాచారం. సమీక్షలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. - మిగతా3లో



# నేపాల్‌లో 579 మంది మృతి

- కిలో మీటర్ల దూరం కొట్టుకువచ్చిన మృతదేహాలు
- 1924 మంది గల్లంతు
- రసువా జిల్లాలో కొన్ని అడుగుల ఎత్తున మొదలైన వరద, బురద ప్రవాహం
- దిగువకు ప్రవహించి పలు జిల్లాల్లో బీభత్సం
- పలు భవనాలు పేకమేడల్లా కూలిపోయాయి
- వాహనాలు కాగితపు పడవల్లా కొట్టుకుపోయాయి
- టిబెట్‌లోనూ వరద భారీ విధ్వంసం సృష్టించింది. భవనాలకు భవనాలే

# చైనాలో భూకంపం



- రిక్టర్‌స్కేల్‌పై 5.1 తీవ్రతతో నమోదు
- నేపాల్‌లో మరో హెచ్చరిక జారీ
- చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌లో భూకంపం
- భూమికి 13 కి.మీ. లోతులో ప్రకంపనలు
- వరద ప్రవాహం పెరిగే అవకాశం
- రెస్క్యూ టీమ్‌ను వెనక్కి రప్పిస్తున్న అధికారులు

## లక్కీడ్రాతోనే క్యూర్ పరిధిలో
# ఇందిరమ్మ ఇళ్లు




- మరో 10 రోజుల్లో రెండో విడత : పొంగులేటి
- అర్హులైన పేదలకు ఇళ్లు ఇస్తున్నామన్న మంత్రి పొంగులేటి
- మరో 10 రోజుల్లో రెండో విడత జాబితా విడుదల చేయనున్నట్లు వెల్లడి
- నాంపల్లి, రాజేంద్రనగర్, కంటోన్మెంట్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో నేడు లబ్ధిదారుల ఎంపిక

హైదరాబాద్

తెలంగాణలో ప్రభుత్వం తరఫున ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తూ, అర్హులైన పేదలకు ఇళ్లను కేటాయిస్తున్నామని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై ఆయన మాట్లాడారు. నాంపల్లి, రాజేంద్రనగర్, కంటోన్మెంట్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో లబ్ధిదారులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. కులం, మతం, పార్టీ చూడకుండా అర్హులందరికీ ఇళ్లు ఇచ్చామన్న ఆయన, మరో 10 రోజుల్లో రెండో విడత జాబితా విడుదల చేస్తామని మంత్రి తెలిపారు. ఇళ్ల నిర్మాణం కోసం ఇప్పటి వరకు హైదరాబాద్‌లోని 16 నియోజకవర్గాల్లో స్థలాలు సేకరించి టెండర్లు పూర్తి చేసినట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రెండు, మూడు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణం ప్రారంభిస్తారని, వాటిని ఏడాదిలోపే పూర్తి చేసి ఆడబిడ్డల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి? ఇస్తామని ప్రకటించారు. ఇళ్ల రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోమని మంత్రి స్పష్టం చేశారు. 10 సంవత్సరాల తర్వాత ఇంటిని అమ్ముకునే హక్కు వస్తుందని చెప్పారు. ఇల్లు రిజిస్ట్రేషన్ అయిన తర్వాత ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే - మిగతా3లో

# సహాయక చర్యలకు అత్యంత ప్రాధాన్యత

- నెల జీతం విరాళంగా ఇచ్చిన నేపాల్ మంత్రులు
- నేపాల్‌లో వరద సహాయక చర్యలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సమీక్ష
- నేపాల్ వరదల బాధితులను ఆదుకునేందుకు ప్రధాని, మంత్రుల కీలక నిర్ణయం

# మీ పేర్లు మేం చదవలేం

## సర్ జాబితాలో ఓటర్ల చిక్కులు



- చాయ్ తాగి – బిస్కెట్ తిని సాదాసీదాగా వెళ్లిపోయారు 'సర్?'!
- 20 పోలింగ్ కేంద్రాలను కలిపి ఒకేచోట సమావేశాలు
- అధికారులు ఫొటోలు దిగి, చాయ్ తాగి, బిస్కెట్లు తిని వెళ్లిపోయారని విమర్శలు
- పాతబస్తీలో పరిస్థితి మరీ దారుణం

హైదరాబాద్

ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ముసాయిదా జాబితాపై గురువారం జరిగిన గ్రామ సభలు సాదాసీదాగా ముగిశాయి. ప్రధానంగా హైదరాబాద్ నగరంలో మొక్కుబడిగా సమావేశాలు నిర్వహించారు. ఎన్నికల సంఘం ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని ఆదేశించినా కానీ ఏ ఒక్క పోలింగ్ కేంద్రంలోనూ అధికారులు ఓటరు జాబితా చదవలేదు. అంతేకాదు కొన్ని సభల్లో ఫారాలను సైతం తీసుకుని రాలేదు. ఫొటోలు దిగి, చాయ్ తాగి, బిస్కెట్లు తిని వెళ్లిపోయారని పలువురు ఆరోపిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 36,353 - మిగతా3లో

మహాన్ న్యూస్

# ఈరోజు రెబ్బెన మండలంలోని కైరిగూడ గ్రామపంచాయతీ యందు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ అట్టహాసంగా నిర్వహించడం అదేవిధంగా రెండో విడత కొత్త ఓటర్ల నమోదు







ప్రక్రియ కొత్త నూతన ఇందిరమ్మ ఇళ్ల మంజూరుగై గ్రామ సర్పంచ్ అజ్మీర సంధ్యారాణి అధ్యక్షతనజరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎమ్మెల్యే కాంటెస్టెంట్ క్యాండిడేట్ అజ్మీర ఆత్మారాం నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పేద ప్రజలకు ఉచిత బియ్యాన్ని అందించే మంచి పథకమని అదేవిధంగా రెండో విడత ఇందిరమ్మ పేద ప్రజలకు ఇళ్ల ను మంజూరు చేస్తుందని లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని అభివృద్ధి చెందాలని వారు మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితోపాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఉదయ్ జిపిఓ మహేందర్ పంచాయతీ సెక్రెటరీ మీనాక్షి బిఎల్ఓ విజయ ఎఫ్ఎ తుకారం రేషన్ డీలర్ జ్యోతి వార్డు సభ్యులు సీతారాం కమలాకర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు లావుడియా పల్లాస్ ముత్యాలు భాయ్ లౌడియా కిషన్ జిట్టవేణి హనుమంతు గ్రామస్తులు లబ్ధిదారులు యువకులు పాల్గొన్నారు

# ప్రేమానురాగాలు పంచిన రాఖీ పండుగ..



చింత ప్రభాకర్‌కు సోదరి రాఖీ





**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి ఆగస్టు 28** రాఖీ పౌర్ణమి సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు ఆయన సోదరి రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమానురాగాలు, ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనందంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా సోదరి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు రాఖీ కట్టి, ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సోదరి రాఖీ కట్టడంతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషం వ్యక్తం చేశారు. సోదరికి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి, అన్నాచెల్లెళ్ల అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రజలందరికీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కుటుంబంలో ప్రేమ, ఆప్యాయతలు, సోదరభావం వెల్లివిరియాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాఖీ పండుగ కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే పవిత్రమైన వేడుక అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ప్రేమానురాగాలు పంచిన రాఖీ పండుగ.. చింత ప్రభాకర్‌కు సోదరి రాఖీ రాఖీ పౌర్ణమి సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు ఆయన సోదరి రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమానురాగాలు, ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సోదరి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు రాఖీ కట్టి, ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సోదరి రాఖీ కట్టడంతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషం వ్యక్తం చేశారు. సోదరికి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి, అన్నాచెల్లెళ్ల అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రజలందరికీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కుటుంబంలో ప్రేమ, ఆప్యాయతలు, సోదరభావం వెల్లివిరియాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాఖీ పండుగ కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే పవిత్రమైన వేడుక అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఇందిరమ్మ టవర్స్‌తో పేదల సొంతింటి కల సాకారం




రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం లక్ష్మీగూడలోని లక్ష్మీ భవనం--పొదుపు సంఘం హాల్‌లో శుక్రవారం నిర్వహించిన క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ లక్కీ డ్రా కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లక్కీ డ్రా ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పేద కుటుంబాలకు శాశ్వతమైన, నాణ్యమైన ఇళ్లను ఉచితంగా అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 4.50 లక్షల ఇళ్లు, రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. హైదరాబాద్ నగర పరిధిలో పట్టణ పేదల కోసం ప్రత్యేకంగా లక్ష ఇళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని, తొలి దశ పైలట్ ప్రాజెక్టుగా నాలుగు నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 480 ఇళ్ల చొప్పున నిర్మాణానికి టెండర్లు ఖరారయ్యాయని చెప్పారు. త్వరలో మరో నాలుగు నియోజకవర్గాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తామని వెల్లడించారు.

ఇందిరమ్మ టవర్స్‌లో ఒక్కో ఫ్లాట్ సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుందని మంత్రి తెలిపారు. భూమి విలువతో కలిపి ఒక్కో ఇంటి విలువ సుమారు రూ.60 లక్షల నుంచి రూ.70 లక్షల వరకు ఉంటుందని, ఇందులో భూమి విలువ సుమారు రూ.50--60 లక్షలు, నిర్మాణ వ్యయం సుమారు రూ.10--15 లక్షలు ఉంటుందని వివరించారు. ఇంత విలువైన ఇంటిని పేద కుటుంబాలకు ఎటువంటి ఖర్చు లేకుండా ప్రభుత్వం అందిస్తోందన్నారు. లబ్ధిదారుల కుటుంబంలోని మహిళ పేరు మీద ఇంటిని రిజిస్ట్రేషన్ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజులు, ఇతర ఛార్జీలను కూడా ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.గతంలో పేదలకు ఇళ్లు కేటాయించే సమయంలో వారి నివాస ప్రాంతాలకు 30--40 కిలో మీటర్ల దూరంలో ఇళ్లు నిర్మించి ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. దీనివల్ల ఉపాధి, పిల్లల చదువులు, స్థానిక సామాజిక సంబంధాలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులు ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గంలోనే లేదా సమీప ప్రాంతంలోనే ఇళ్లను నిర్మించి అందించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరుగుతుందని మంత్రి తెలిపారు. రిజర్వేషన్ నిబంధనలను పాటిస్తూ బహిరంగ లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేపడుతున్నామని చెప్పారు. లక్కీ డ్రాలో పేరు వచ్చినంత మాత్రాన తుది కేటాయింపు జరిగినట్లు కాదని స్పష్టం చేశారు. అధికారులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి భౌతికంగా పరిశీలించి, పత్రాలు మరియు అర్హతలను ధ్రువీకరించిన అనంతరం తుది ఎంపిక, కేటాయింపు జరుగుతుందని తెలిపారు.మొదటి విడత లక్కీ డ్రాలో ఇల్లు రాని అర్హులైన దరఖాస్తుదారులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని మంత్రి అన్నారు. భవిష్యత్‌లో మరింత ప్రభుత్వ భూమిని సమీకరించి ఇళ్ల నిర్మాణాన్ని విస్తరించినప్పుడు మిగిలిన అర్హులైన దరఖాస్తుదారులను తదుపరి విడతల్లో పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. ఒకసారి లక్కీ డ్రాలో పేరు రాకపోయిందని దరఖాస్తు ముగిసిపోయినట్లు కాదని, అర్హులైన వారికి తదుపరి దశల్లో కూడా అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి ఒక సంవత్సరంలోపు ఇళ్లను సిద్ధం చేసి లబ్ధిదారులకు తాళాలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఇది కేవలం ఇల్లు ఇచ్చే కార్యక్రమం మాత్రమే కాదని, పేద కుటుంబానికి శాశ్వత చిరునామా, భద్రమైన భవిష్యత్తు, పిల్లలకు మెరుగైన జీవితం, మహిళలకు ఆస్తిపై హక్కును కల్పించే కార్యక్రమమని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో "పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అనే నిబద్ధతతో ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని మంత్రి తెలిపారు.స్థానిక శాసనసభ్యులు ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, పేద ప్రజలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టడం సంతోషకరమైన విషయమన్నారు. ఇల్లు లేని పేద కుటుంబాల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.హౌసింగ్ బోర్డు ఎండీ పి.వి. గౌతమ్ మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నియోజకవర్గానికి కేటాయించిన 480 ఇందిరమ్మ ఇళ్లకు లక్కీ డ్రా ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు. ఈ ఇళ్ల కోసం మొత్తం 1,881 మంది దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు రిజర్వేషన్ అమలు చేస్తూ లక్కీ డ్రా ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. లక్కీ డ్రాలో పేరు రాని అర్హులైన దరఖాస్తుదారులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, వెయిటింగ్ లిస్ట్ నిర్వహించి, భవిష్యత్ దశల్లో మరిన్ని ఇళ్లు మంజూరైనప్పుడు వారికి కూడా అవకాశం కల్పిస్తామని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేందుకు హౌసింగ్ శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని ఎండీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) డాక్టర్ కె.కిరణ్మయి, రాజేందర్ నగర్ ఆర్డీఓ శ్రీధర్, పిడి హౌసింగ్ చంప్లా నాయక్, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది.

## విద్యతోనే బుడుగు బలహీన దళితవర్గాల పిల్లల భవిష్యత్తు.



**మహాన్ న్యూస్ తెలుగు దిన పత్రిక** కుబీర్ మండల ప్రతినిధి, మచ్చల మధు. తేది:27-08-2026.నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని మోల గ్రామంలో ఈరోజు లోక్ షాహిర్ అన్నాభౌ సాతే (తుకారాం భౌ సాఠె) 106వ జయంతి వేడుకలు, అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గ అన్నా భావు సాతే కమిటీ సభ్యులు నామాత్కర్ దిగంబర్, భైంసా ఏ ఎం సి మార్కెట్ చైర్మన్ ఆనంద్ రావు పాటిల్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు తల్లి తండ్రుల చేతుల్లోనె ఉందని పిల్లలను ఎలాంటి చెడు వ్యసనాల జోలికి పోకుండా జాగ్రత్తగ చూసుకునే బాధ్యత తల్లిదండ్రులు పై ఎంతైనా ఉందని సూచించారు.అలాగే అన్నాభావు సాతే అడుగు జాడలో నడవాలని చెప్పారు.అదేవిధంగా సర్పంచ్ శ్రీధర్ ఎం ఆర్ పి ఎస్ జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్నాభావు సాతే గ్రామ కమిటి అధ్యక్షులు రాందాస్, విశ్రాంత ఉద్యోగి గాయక్వాడ్ గంగాధర్, గణపతి, లాలు, బాలాజీ, యువకులు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈరోజు అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో ఉన్న 15 వ వార్డు మిఠాయి పంచడం జరిగింది






**మహా న్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ 28, ఆగస్టు** ఆందోల్ మండల్ జోగిపేట్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చిట్టిబాబు ఆధ్వర్యంలో 15వ వార్డులో ప్రతి ఇంటికి ఆడపడుచులకు మిఠాయి పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీరేశం అడ్డు తదితరులు పాల్గొని ప్రతి ఇంటింటి మిఠాయి పంచడం జరిగింది ఆగస్టుఆడపడుచులకు రాఖీ పౌర్ణమి పండగ సందర్భంగా నా తరపున చిన్న చిరు కానుక పంపించడం జరిగింది 15 వ వార్డులో ఉన్న నా ఆడపడుచులు నా రక్త సంబంధికులు కాకపోయినా వారందరు నా తోబుట్టువులతో సమానం కాబట్టి ఈరోజు రాఖీ బంధన్ సందర్భంగా మీకు మీ కుటుంబ సభ్యులకు పండగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అలాగే అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో వున్నా ఆడపడుచులందరికి పేరు పేరున రక్షా బంధన్ పండగ శుభాకాంక్షలు

## శ్రీశైలం గౌడ్ గారికి రాఖీలు కట్టి సోదరీ అభిమానం చాటుకున్న మహిళలు.



**మహాను న్యూస్ ఆగస్టు 28 పత్రిక విలేఖరి కుర్ర రవీందర్ గౌడ్** రాఖీ పౌర్ణమి సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కు మరియు వారి సోదరుడు డిసిసి ఉపాధ్యక్షులు కోన శ్రీనివాస్ గౌడ్ గార్లకు నియోజకవర్గానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో షాపూర్ నగర్ లోని వారి నివాసానికి విచ్చేసి రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ శ్రీనివాస్ గౌడ్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో మహిళలకు ప్రతి ఒక్కరు గౌరవ మర్యాదలు ఇవ్వాలని సమాజంలో మహిళల పాత్ర కీలకమని అన్నారు ప్రతి ఒక్కరికి పేరుపేరునా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళలు పద్మక్క లావణ్య స్వాముల సుజాత అనిత తదితరులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


## చింత సాయినాథ్ గారికి సోదరి రాఖీ



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి ఆగస్టు 28** రాఖీ పౌర్ణమి సంనాయకులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ గారికి ఆయన సోదరి రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సాయినాథ్ గారు తన సోదరికి శుభాకాంక్షలు తెలియజేసి, ప్రేమాభిమానాలతో రాఖీ పండుగను జరుపుకున్నారుదర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర .

# రఘుపతి సహాయ్ గారి జయంతి సందర్భంగా అభినందనలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్


ఈరోజు స్వర్గస్తులు రఘుపతి సహాయ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 28 ఆగస్టు 186 రోజున మరణము, 3 మార్చ్ 1982 రోజున ఫిరాక్ గోరకపురి అనేకలం పేరుతో కూడా ప్రసిద్ధి చెందాడు ఈయన ఒక భారతీయ రచయిత విమర్శకుడు మరియు ఒక వ్యాఖ్యత ప్రకారం భారత దేశం నుండి వచ్చిన అత్యంత ప్రసిద్ధ సమకా లీన ఉర్దూ కవులలో ఒకరు ఆయన మహమ్మద్ ఇక్బాల్ అయ్యగాన సంగేజీ జిగర్ మురాదాబాద్ మరియు జ్యాస్ మాలిహాబాది వంటి సమకాలీకులలో తన కంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకున్నాడు పుట్టింది రఘుపతి సహాయ్ 28 ఆగస్టు 1896 రోజున ఘోరకపూర్ వాయువ్య ప్రావెన్సీలు బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము, 3 మార్చ్ 1982 వయసు 85 సంవత్సరములు మరణ స్థలము న్యూఢిల్లీ భారతదేశం విద్య ఆంగ్ల సాహిత్యంలో ఎంఏ ఆల్మామీటర్ లక్నో విశ్వవిద్యాలయం అలహాబాద్ విశ్వవిద్యాలయం వృత్తులు కవి రచయిత విమర్శకుడు పండితుడు ఉపన్యాసకుడు వక్త రచన వృత్తి ఫా రాక్ గోరకపురి ఫ్రాక్ కుర్మారి భాష ఉర్దూ ఇంగ్లీష్ హిందీ శైలులు కవిత్వం సాహిత్య విమర్శ గుర్తించదగిన పని ప్రముఖ అవార్డులు పద్మభూషణ్ 1968 జ్ఞానపీఠ అవార్డు 1969 సాహిత్య అకాడమీ ఫెలోషిప్ 1970 ప్రారంభ జీవితం మరియు వృత్తి రఘుపతి సహాయ 28 ఆగస్టు 1896 రోజున గోరఖ్పూర్ జిల్లాలోని బన్వర్పరి గ్రామంలో ఒక సంపన్న విద్యావంతులైన హిందూ కాస్త కుటుంబంలో జన్మించినాడు అతను లక్నో క్రిస్టియన్ కాలేజీలో తన ప్రాథమిక విద్యను పూర్తిచేసి ఉర్దూ పరిచయం మరియు ఆంగ్ల సాహిత్యంలో మాస్టర్స్ డిగ్రీని పొందాడు ఫ రాక్ ఉర్దూ కవిత్వంలో చిన్న వయసులోనే ప్రతిభ కనబరిచాడు మరియు ఎల్లప్పుడూ సాహిత్యం పట్ల ఆకర్షణ కలిగి ఉండేవాడు అతని సమకాలీకులలో అల్లమా ఎక్ బార్ ఫైవ్ అజ్మీ మరియు సాహిర్ లుధియాన్వి వంటి ప్రసిద్ధ ఉర్దూ కవులు ఉన్నారు అయినప్పటికీ అతను చిన్న వయసులోనే ఉర్దూ కవిత్వంలో తన దైన ముద్ర వేయగలిగాడు ఆయన ప్రావిన్షియల్ సివిల్ సర్వీస్ పిసిఎస్ మరియు ఇండియన్ సివిల్ సర్వీస్ బ్రిటిష్ ఇండియా ఐసిఎస్ లకు ఎంపిక అయ్యాడు కానీ మహాత్మా గాంధీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని అనుసరించడానికి రాజీనామా చేశాడు దీనికిగాను ఆయన 18 నెలలు జైలులో ఉన్నాడు తరువాత ఆయన అలహాబాద్ విశ్వవిద్యాలయంలో ఆంగ్ల సాహిత్యంలో లెక్చరర్ గా చేరాడు అక్కడి ఆయన తన ఉర్దూ కవిత్వంలో ఎక్కువ భాగం రాశాడు అందులో ఆయన మహోన్నత రచన గుల్ ఏ నగ్మా కూడా ఉంది దీనికి ఆయనకు భారతదేశ భత్తున్నత సాహిత్య పురస్కారం జ్ఞానపీట్ అవార్డు మరియు 1960లో ఉర్దూలో సాహిత్య అకాడమీ అవార్డు లభించాయి ఆయన జీవిత కాలంలో యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ లో రీసెర్చ్ ప్రొఫెసర్ మరియు ఆల్ ఇండియా రేడియో ప్రొడ్యూసర్ ఏమి రిట సు పదవులు పొందాడు దీర్ఘకాలిక అనారోగ్యం తర్వాత ఆయన , 3 మార్చ్ 1982 లో న్యూఢిల్లీలో మరణించినాడు గోరకపురి గజల్ నజ్మా రూపాయి మరియు కథ వంటి అన్ని సాంప్రదాయాల చందస్సు రూపాలలో నిష్టార్థుడు ఆయన డజనుకు పైగా ఉర్దూ కవిత సంపుటాలు ఉర్దూ గద్దెరచనలు హిందీలో సాహిత్య ఇతివృత్తాలపై అనేక సంపుటాలు అలాగే సాహిత్య మరియు సాంస్కృతిక విషయాలపై నాలుగు ఆంగ్ల గద్య సంపుటాలు రచించినాడు అతని మేనల్లుడు అజయ్ మాన్సింగ్ రచించిన అతని జీవిత చరిత్ర ఫిరాక్ గోరకపురి ది పోలిట్ ఆఫ్ పెయిన్ అండ్ ఎక్సెన్సీ 2017లో రోలీ బుక్స్ ద్వారా ప్రచురించబడింది ఈ పుస్తకంలో అతని జీవితంలోని సంఘటనలు మరియు అతని కొన్ని రచనలు అనువాదాలు ఉన్నవి అవార్డులు, 1960 ఉర్దూలో సాహిత్య అకాడమీ అవార్డు, 1968 పద్మభూషణ్, 1968 సోవియట్ భూమి నెహ్రూ అవార్డు, 1969 జ్ఞానపీఠ అవార్డు ఉర్దూ సాహిత్యానికి మొదటి జ్ఞానపీఠ అవార్డు, 1970 సాహిత్య అకాడమీ ఫెలోషిప్, 1981 గాలిబ్ అకాడమీ అవార్డు, మరణము మరియు వారసత్వం ఫిరాక్ గోరకపురి, 3 మార్చ్ 1982 రోజున 85 సంవత్సరాల వయసులో మరణించినాడు ఫ రాక్ తన జీవితాంతం లౌకికవాదం కోసం పోరాడినాడు మరియు ఉర్దూను ముస్లింల భాషగా ముద్ర వేయడానికి అప్పటి ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని వ్యతిరేకంగా కీలక




పాత్ర పోషించాడు ఫిరాక్ ఉర్దూ పట్ల ప్రధానమైన అభిమానాన్ని కలిగి ఉన్నాడు మరియు భారతదేశం ఉపఖండం యొక్క సామూహిక భాష చైతన్యంలో ఉర్దూను ఉంచడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పాడు జుబాన్ కిసి కౌన్ కి మల్కియత్ నహి జిస్నే సిటీ ఉస్నే కహి భాష భాష ఏ ఒక్కరి సమాజానికి ప్రత్యేక హక్కు కాదు దానిని నేర్చుకున్న వ్యక్తి మాట్లాడతాడు అనేది ఆయన ప్రకటన ఈరోజు రఘుపతి సహాయ్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శు భాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి

# ఎం జి కె మీనన్ గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్


ఈరోజు స్వర్గస్తులు ఎం జి కే మీనన్ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 28 ఆగస్టు 1928 రోజున మరణము 22 నవంబర్ 2016 వీరు 1972లో ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ చైర్మన్గా పనిచేసిన భారతీయ భౌతిక శాస్త్రవేత్త విధాన రూపకర్త ఇతను 1974 నుండి 1978 వరకు డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్లో డైరెక్టర్ జనరల్ గా కూడా పనిచేశాడు అంతేకాకుండా భారత ప్రభుత్వ భూవిజ్ఞాన మంత్రిత్వ శాఖలో సహాయ మంత్రిగా కూడా పనిచేశారు రెండవ చైర్మన్ భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ వ్యక్తిగత వివరాలు మాంబిల్లి కళాఖిల్ గోవింద్ కుమార్ మేనన్ అనే పూర్తి పేరు జననము 28 ఆగస్టు 1928 రోజున మంగళూరు బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం మంగళూరు కర్ణాటక భారతదేశం మరణము 22 నవంబర్ 2016 వయస్సు 88 సంవత్సరములు సంతానం ఇద్దరు కళాశాల ఎమ్మెల్సీ ముంబై విశ్వవిద్యాలయం పీహెచ్డీ ఫిజిక్స్ యూనివర్సిటీ ఆఫ్ బ్రిస్టల్ పురస్కారాలు, 1996 అబ్బాస్ సలాం మెడల్, 1985 పద్మ విభూషణ్ పురస్కారం, 1970 ఎఫ్ ఆర్ ఎస్, 1968 పద్మభూషణ్ పురస్కారం, 1961 పద్మశ్రీ పురస్కారం, 1960 శాంతి స్వరూప్ బాట్నా ఘర్ శాస్త్ర సాంకేతిక పురస్కారం, ఫోర్త్ డైరెక్టర్ జర్నల్ ఆఫ్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ కాల వ్యవధి 1974 నుండి 1978 వరకు పనిచేసిన సంస్థలు, టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్, ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్, డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైనెన్స్, మంగళూరు జన్మించిన మేనన్ నోబెల్ గ్రహీత సిసిల్ ఎఫ్ ప్యానెల్ మార్గదర్శకత్వంలో ప్రాథమిక కణ భౌతిక శాస్త్రంలో పీహెచ్డీ కోసం బ్రిస్టల్ విశ్వవిద్యాలయానికి హాజరు అయ్యాడు అతను 1955లో టి ఐ ఎఫ్ ఆర్ లో చేరాడు ప్రాథమిక కణాలు లక్షణాలను అన్వేషించడానికి ఇతను కాస్మెటిక్ కిరణాలతో ప్రయోగాలు చేపట్టాడు అతడు బెలూన్ విమాన ప్రయోగాలను ఏర్పాటు చేయడంలో చురుకుగా పాల్గొన్నారు ఎక్రే న్యూట్రి లతో లోతైన భూగర్భ ప్రయోగాలు చేశాడు ఇతడు టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ ముంబై డైరెక్టర్ గా ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్ట్యూట్ అధ్యక్షుడిగా ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ విక్రమ్ సారాభాయ్ ఫెలో గా నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ కు ఇండియాకు అధ్యక్షుడిగా ఇండియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బొంబాయి కి చైర్మన్ గా బోర్డ్ ఆఫ్ గవర్నర్గా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అలహాబాద్ కు చైర్మన్ బోర్డ్ ఆఫ్ గవర్నర్గా పని చేసినాడు ప్రారంభ జీవితం విద్య ఎం జి కే మేనన్ ఒక మలయాలి నాయక్ కుటుంబంలో కిలక్క పట్టుకు చెందిన జస్టిస్ శంకర మేనన్ మాంబిల్లి కళా రీతులకు చెందిన నారాయణి కుట్టి అమ్మ దంపతులకు జన్మించినాడు 1953లో నోబెల్ గ్రహీత శశిల్ ఎఫ్ ప్యానెల్ మార్గదర్శకత్వంలో కణ భౌతిక శాస్త్రంలో పీహెచ్డీ కోసం బ్రిస్టల్ విశ్వవిద్యాలయానికి వెళ్లడానికి ముందు ఇతను జోద్పూర్ జస్వంత్ కళాశాల బొంబాయిలోని రాయల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఇప్పుడు ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అని పిలుస్తారు చదువుకున్నాడు అవార్డులు గుర్తింపులు, 1966 ఇతడు అబ్బాస్ సలాం పథకాన్ని గెలుచుకున్నాడు, ప్రత్యేక పురస్కారాలు 1961లో పద్మశ్రీ 1968 లో పద్మభూషణ్ 1985లో పద్మ విభూషణ్ అవార్డులను గెలుచుకున్నాడు 2008 చివరిలో ఇతని గౌరవార్థం ఒక గ్రహ సకలానికి 7564 గోకు మేనన్ అని ఇతని పేరు పెట్టారు వ్యక్తిగత జీవితం ప్రొఫెసర్ సిసిల్ఎఫ్ ప్యానెల్ ఆధ్వర్యంలో బ్రిస్టల్ విశ్వవిద్యాలయం పార్టికల్ ఫిజిక్స్ లో పీహెచ్డీ డిగ్రీ కోసం పనిచేస్తున్నప్పుడు మీనన్ తత్వశాస్త్రంలో డిగ్రీ కోసం పనిచేస్తున్న హిందూమతి పటేల్ను కలుసుకొని వివాహం చేసుకున్నాడు న్యూయార్క్ నగరం కార్నల్ మెడిసిన్ బయో కెమిస్ట్రీ ప్రొఫెసర్ అనంత కెమెరా న్యూఢిల్లీలో



ప్రాక్టీస్ చేస్తున్న రేడియాలజిస్ట్ ప్రీతి వైద్యులు వీరి సంతానం మేనన్ మనవడు కార్తికేయ యం మేనన్ న్యూయార్క్ నగరంలోని మౌంట్ సినాయి వద్ద ఉన్న ఐకాన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ లో వైద్య విద్యార్థిగా ఉన్నాడు ఈరోజు స్వర్గీయ ఎన్ జే కే మీనన్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి

## ఘనంగా డాక్టర్ సాహిత్య సామ్రాట్ అన్నభావు సాటే 106 వ జయంతి.

**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. బైంసా మండలంలోని లింగా గ్రామంలో డాక్టర్ సాహిత్య సామ్రాట్ అన్నాభవు సాటే జయంతి ఘనంగా జరుపు కోవడం జరిగింది.. ఈ క్రమంలో ముధోల్ తాలూకా శాసనసభ్యులు గౌశ్రీ పవార్ రామారావు పటేల్ మాట్లాడుతు లోక్ షాహిర్ అన్నాభవు సాటే కార్మికులు, కర్షకలు, బడుగు బాలహీనుల వర్గాల ప్రజల కోసం అనేక పోరాటలు తన సాహిత్యరచనలా ధ్వరా, పోవాడేలు, లావానీలు, కాదంబారి, చలన చిత్ర నిర్మాత గా, గోవా ముక్తి, ముంబై ముక్తి కోసం పోరాడిన యోధుడు అన్నభావు సాటే గారు గుర్తు చేశారు.. యువత వ్యసనా లు మానాలి , విద్య వైపు మొగ్గ చూపాలి అని, అన్న భావు సాటే గారి అడుగు జాడల్లో నడవాలని గుర్తు చేశారు.ఈ కార్యక్ర ములో అన్న బావు సాటే కమిటీ అధ్యక్షులు ముధోల్ నామత్కర్



దిగంబర్,ఎగ్గం సర్పంచ్ మహేందర్, సర్పంచ్ వినోద్, సర్పంచ్ లక్ష్మమాన్, లింగా సర్పంచ్ సుష్మరాణి, దేగాం సర్పంచ్ శుష్మారెడ్డి,, మాదిగ కమిటీ కుంటల సాయిబాబా, ఉపసర్పంచ్ గోనెకర్ శంకర్, గొనె గజ్జరాం అన్న , కత్తి బాబు ఎమ్మార్పీఎస్ , అధ్యక్షులు గగన్నా యువతి యువకులు సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో లో పాల్గొన్నారు.

## సి ఎం సి స్పెషల్ ఫండ్స్ ద్వారా ఒక కోటి 20 లక్షల రూపాయలు మహాదేవపురం డివిజన్ కు.




**మహాను న్యూస్ ఆగస్టు 28 పత్రిక విలేఖరి కుర్ర రవీందర్ గౌడ్ మేడ్చల్.** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 277 వ డివిజన్ మహాదేవపురం పరిధిలోని కైసర్ నగర్ లో సిఎంసి స్పెషల్ ఫండ్స్ ద్వారా మంజూరైన ఒక కోటి 20 లక్షల రూపాయల నిధులతో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి గారు ప్రారంభించారు కైసా నగర్ లోని శివాలయం రోడ్డుతో పాటు పలు ప్రాంతాలలో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయన శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ అభివృద్ధిని ముందు వరుసలా ఉంచడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు తది అనంతరము హనుమంత రెడ్డి గారిని కాలనీవాసులు వెల్ఫర్ సొసైటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి స్టేట్ మహిళా వైస్ ప్రెసిడెంట్ అంజలి యాదవ్ నాయకులు మన్యం రాజు షఫీ సుల్తాన్ మీర్జా దేవేందర్ నగర అధ్యక్షులు ఆ ఆస్పతా భాయ మున్నాభాయ్ షారుక్ ఖాన్ అజీర్ జాఫర్ ఇమ్రాన్ మహేందర్ శ్రీనివాస్ గౌడ్ గంగాధర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్షాబంధనం సందర్భంగా నా ముగ్గురు అక్కలకు ఒక్క చెల్లెకు అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి చంద్రకాంత్



ఈరోజు రక్షాబంధనం సందర్భంగా నా ముగ్గురు అక్కలు ఒక చెల్లెలు నాకు రాఖీ కట్టడం జరిగిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను హర్షిస్తున్నాను గర్విస్తున్నాను ఆనందం వ్యక్తపరుస్తా ఉన్నాను మా నాన్నగారు కర్నాటి మనోహర్ మా తల్లిగారు స్వర్గీయ కర్నాటి కళావతి గార్ల ఆశీర్వాదాలు తో వారి యొక్క పాదాభివందనాలతో మేమందరం సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడుపుతున్నామని మా నాన్నగారికి కర్నాటి మనోహర్ గారికి తెలియపరుస్తూ మీ ఏకైక కుమారుడు కర్నాటి చంద్రకాంత్ మీయొక్క కఠినమైన క్రమశిక్షణలో మేమందరం కూడా నా ముగ్గురు అక్కలు ఒక చెల్లెలు నా నలుగురు బావలు మరియు మా అక్కల కూతుర్లు మా అక్కల కొడుకులు అందరూ సుఖశాంతులతో ఉన్నారని తెలుపుతూ మరియు నా ఏకైక చెల్లెలు వారి కూతుర్లు వారి ఏకైక కుమారుడు అందరం కూడా ఈరోజు రక్షాబంధనంలో కలుసుకొని ఆత్మీయ పలకరింపులు తెలియజేసుకోవడం జరిగింది ముగ్గురు అక్కలు ఒక్క చెల్లెలు  నా ఆత్మీయులు నా కర్నాటి వంశీ కులము అందరము ఈరోజు కలుసుకొని రాఖీల ఒకరికి ఒకరము కట్టుకొని ఆనందంతో జరుపుకొని పెద్దలు అందరినీ స్మరించుకుంటూ మా నాయనమ్మ కర్నాటి సుక్కమ్మ మా తాతగారు కర్నాటి చంద్రయ్య మా పెద్ద నాన్నగారు కర్నాటి లక్ష్మీనారాయణ మా తల్లిగారు కర్నాటి కళావతి వీరందరిని  ఈరోజు జ్ఞాపకం చేసుకొని వారి ఫోటోల వద్ద రాఖీలు కట్టి అక్కడ పెట్టి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను ఈరోజు మా కర్నాటి కుటుంబంలో మా నాన్నగారికి కర్నాటి మనోహర్ గారికి మా అమ్మగారు స్వర్గీయ కర్నాటి కళావతి గారికి మేము అందరమూ మా నాన్నకు స్వర్గీయ మా అమ్మకు జన్మించడం చాలా అదృష్టంగా భావిస్తున్నాము సంతోషిస్తున్నాము వారి యొక్క అడుగుజాడల్లో వారి యొక్క కఠినమైన క్రమశిక్షణలో మేమందరము నడుస్తా ఉన్నాము మరి భవిష్యత్తులో కూడా మా అమ్మ నాన్నల ఆశీర్వాదాలతో అమ్మానాన్నల అడుగుజాడల్లో నడుస్తామని ఈరోజు రక్షాబంధనం సందర్భంగా మేమందరం కూడా ప్రతిజ్ఞ చేస్తా ఉన్నాము మా నాన్నగారికి పాదాభివందనాలతో మీ ఏకైక కుమారుడు కర్నాటి చంద్రకాంత్

## నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రాఖీ పౌర్ణమి




**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :28-8-2026నిర్మల్ జిల్లా ప్రతినిధి** నల్లోల్లా లక్ష్మణ్.వేడుకల్లో శ్రీ బండారు దత్తాత్రేయ , రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ , ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలతో కలిసి బీజేపీ శాసనసభాపక్ష నేత శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి  పాల్గొనడం జరిగింది.
ఈ సందర్భంగా సోదరీమణులు మహేశ్వర్ రెడ్డి గారికి ఆప్యాయంగా రాఖీలు కట్టారు. వారి ప్రేమాభిమానాలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

మహాన్ న్యూస్

# అయ్యన్ కాళీ గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

ఈరోజు అయ్యన్ కాళీ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 28 ఆగస్టు 1863 రోజున మరణము 18 జూన్ 1941 ఒక భారతీయ సంఘసంస్కర్త విద్యావేత్త ఆర్థికవేత్త శాసనకర్త మరియు విప్లవ నాయకుడు ఆయన ట్రావెల్ కోర్ సమస్తంలో అణగారిన ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేశాడు ఆయన పోరాటాల ఫలితంగా కేరళ సామాజిక రాజకీయ నిర్మాణంలో అనేక మార్పులు వచ్చాయి ఆయన దృఢమైన అవిశ్రాంత కృషి దళితుల జీవితాలను మార్చివేసింది ఆయనను పులి రాజు అని పిలుస్తారు పుట్టింది 28 ఆగస్టు 1863 రోజున వెంగనూరు ట్రావెల్ కోర్ రాజ్యం ప్రస్తుతం తిరువనంతపురం కేరళ భారతదేశం మరణము 18 జూన్ 1941 వయసు 77 సంవత్సరములు త్రివేండ్రం ట్రావెన్కోర్ రాజ్యం బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం తిరువనంతపురం కేరళ భారతదేశం జీవిత భాగస్వామి చెల్లెమ్మ వివాహము 18 88 రోజున సంతానము 7 మంది నేపథ్యం అయ్యన్ 28 ఆగస్టు 1863 రోజున ట్రావెల్ కోర్ లోని తిరువనంతపురం బెంగళూరులో జన్మించినాడు పులైజర్ వర్గానికి చెందిన మరియు మాల దంపతులకు జన్మించిన ఎనిమిది మంది పిల్లలలో ఆయన మొదటివాడు బానిసగా ఉన్న జమీందారు తన సమయమంతా జామీ లేదా జమీందారు భోగస్వామి కి సేవ చేస్తూ గడిపేవాడు అందువల్ల ఆ జమీందారు వారికి ఐదు ఎకరాల రెండు హెక్టార్ల భూమిని ఇచ్చాడు ఆ సమయంలో పులయ్య వర్గానికి చెందిన సభ్యులు సాధారణంగా జాన్మీల వద్ద వెట్టి చాకిరితో పని చేసేవారు మరియు వారికి భూమిని సొంతం చేసుకునే హక్కు గాని ప్రార్థించడానికి దేవాలయంలోకి ప్రవేశించే హక్కు గాని ఉండేది కాదు జీవించిన ప్రాంతం ఇప్పుడు కేరళ రాష్ట్రంలో భాగంగా ఉంది అతని జీవిత కాలంలో సామాజిక విభజనల చే ప్రత్యేకంగా ప్రభావితమైంది మరియు కులాల పిచ్చి ఆసుపత్రిగా వర్ణించబడింది రాజ్యంలో పుల్లయ్యారు వ్యవసాయ సమాజానికి బానిసలుగా పరిగణించబడ్డాయి మరియు వారు అణిచివేత వివక్షకు గురి అయ్యారు ముఖ్యంగా నాయక్ కులంతో సహా భూస్వామ్య కులాల నుండి ఈ సామాజిక అన్యాయం వల్ల కలిగిన బాధతో అయ్యన్ కాళీ తమ పని దినం ముగింపులో తన పులయ్యారు స్నేహితులతో కలిసి ఆ పరిస్థితికి నిరసనగా జానపద సంగీతానికి పాడటానికి నృత్యం చేయడానికి చేరాడు కొందరు అతనితో కలిసి ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు అణిచివేత కులాల సభ్యులను సవాలు చేసింది కొన్నిసార్లు శారీరక పోరాటాలకు దారి చేసింది అతని ప్రజా ఆదరణ అతనికి ఉర్విలై మరియు మూతపుల్లై అనే పేర్లను సంపాదించి పెట్టింది వీటిని స్థూలంగా భూమి నాయకుడు లేదా పెద్ద నాయకుడు అని అనువదిస్తారు ఐఎన్ కాలి 1888లో చెల్లెమ్మను వివాహం చేసుకున్నాడు ఈ దంపతులకు ఏడుగురు పిల్లలు ఉన్నారు ప్రజా ఆమోదం గౌరవాలు మరియు పూజనీయత 2002లో ఐఎన్ కాలి జ్ఞాపకార్థం ఒక భారతీయ తపాలా బిళ్ళను విడుదల చేశారు అత్యంత ముఖ్యమైన నాయకుడిగా అభివర్ణించాడు ఆయనను



కేరళ స్పార్టకస్ అని కూడా పిలుస్తారు ఐఎన్ కాలి జన్మదినోత్సవాన్ని ఆయన వారసులు మరియు ప్రత్యేక ఆసక్తిగల సమూహాలు జరుపుకుంటారు ఈరోజు అయ్యన్ కాలిగారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి

## దూర ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు తమ బంధాలను ఒకే దగ్గరికి చేర్చే బంధమే రక్షా బంధం.





**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :28-8-2026**నిర్మల్ జిల్లా కుబీర్ మండల ప్రతినిధి మచ్చుల మధు. భారతీయ సంస్కృతి సాంప్రదాయ ప్రకారం ఏ కుల మతం భేదాలు లేకుండా ఒకరికి ఒకరు బంధం పెట్టుకునేది రక్షాబంధన్ అంటారు.

తన అన్నదమ్ములు అక్క చెల్లెళ్లకు వారి వారి స్థాయిని బట్టి వారికీ కానుకలు సమర్పించుకుంటారు అన్నయ్య,తమ్ముడు వారు ఇచ్చిన కానుకలను అక్కాచెల్లెళ్ళు చిన్నదో పెద్దదో భేదం లేకుండా వస్తు రూపంలో, లేదా డబ్బుల రూపంలో, బంగారం రూపంలో, కొత్త వస్త్రాల రూపంలో, కానుకలు సమర్పించుకుంటారు. అక్క చెల్లెల్లు పట్టలేని సంతోషాన్ని వ్యక్త పరుస్తారు. అక్క చెల్లెల్లు అన్నదమ్ములకు రాఖీ కట్టి అన్నా తమ్ముళ్లకు నోటిని తీపిపరుస్తారు. అన్న తమ్ముళ్లు అక్కచెల్లెళ్ల యొక్క ఆశీస్సులు తీసుకొని పాదాభివందనాలు చేస్తారు. తన అన్న తమ్ముళ్లు సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆశీర్వదిస్తారు.

## ఘనంగా డాక్టర్ సాహిత్య సామ్రాట్ అన్నాభౌ సాఠే 106 వ జయంతి.






**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక.తేది: 28-8-2026**.నిర్మల్ జిల్లా కుబీర్ మండల ప్రతినిధి మచ్చుల మధు. కుబీర్ మండలంలోని సౌన గ్రామంలో డాక్టర్ సాహిత్య సామ్రాట్ అన్నాభౌ సాఠే జయంతి ఘనంగా జరుపు కోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గం అన్నాభౌ సాఠే ముధోల్ అధ్యక్షులు నామత్కర్ దిగంబర్,పాంగ్ర సర్పంచ్ మాట్లాడుతూ లోక్ షాహిర్ అన్నాభౌ సాఠే కార్మికులు, కర్షకులు, బడుగు బాలహీన వర్గాల ప్రజల కోసం అనేక పోరాటాలు తన సాహిత్యరచనల ద్వారా, పోవడేలు, నవలు, కాదంబారి, చలన చిత్ర నిర్మాత గా, గోవా ముక్తి, ముంబై ముక్తి కోసం పోరాడిన యోధుడు అన్నాభావు సాఠే అని గుర్తు చేశారు. యువత చెడువ్యసనా లు మాని, విద్య వైపు మొగ్గు చూపాలి అని, వారి అడుగు జాడల్లో నడవాలని గుర్తు చేశారు.ఈ కార్యక్ర మంలో , సౌన సర్పచ్ లక్ష్మణ్ ఎం ఈ ఎఫ్ ఉపాధ్యక్షులు గాయక్వాడ్ గంగాధర్ ,ఉపసర్పంచ్ గోనెకర్ శంకర్, విట్టల్ పటేల్,రెడ్డి పటేల్, నాగ్ నాథ్ పటల్, విశ్వనాధ్, ఎంపల్కర్ గణపతి, పొచ్చిరాం, యువతీయువకులు సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనివిజయవంతం చేశారు.

## నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రాఖీ పౌర్ణమి



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :28-8-2026**నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. వేడుకల్లో శ్రీ బండారు దత్తాత్రేయ , రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ , ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలతో కలిసి బీజేపీ శాసనసభాపక్ష నేత శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా సోదరీమణులు మహేశ్వర్ రెడ్డి గారికి ఆప్యాయంగా రాఖీలు కట్టారు. వారి ప్రేమాభిమానాలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## భైంసా పట్టణంలో ఘనంగా ముధోల్ ఎమ్మెల్యే పుట్టినరోజు సంబరాలు.



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేది :28-8-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి** నల్లోల్లా లక్ష్మణ్.భైంసా పట్టణంలో ఎస్ ఎస్ జి ఫ్యాక్టరీ ప్రాంగణంలో రక్షాబంధన్ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా హాజరైన ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ కు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి సంప్రదాయం బద్ధంగా రాఖీలు కట్టారు తమ అభిమాన నేత ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ శుభకాంక్షలు తెలిపారు ఆడపడుచులు చూపిన ప్రేమాభిమానాలను ఎమ్మెల్యే మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు తులాభారంతో అభిమానం..రక్తదానంతో ఆదర్శంగా అదే వేదికపై ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ జన్మదిన వేడుకలను బిజెపి శ్రేణులు అట్టాసంగా జరిపారు అభిమాన నాయకుడు పై ఉన్న మమకారాన్ని చాటుకుంటూ కార్యకర్తలు ఎమ్మెల్యేకు లడ్డులతో తులాభారం నిర్వహించి కేక్ కట్ చేశారు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను చాటుతూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు అత్యవసర సమయంలో బాధితులకు రక్త కొరత రాకూడదని ఉద్దేశంతో పలువురు నాయకులు కార్యకర్తలు బిజెపి పట్టణ మండల నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలు పాల్గొనడంతో ఎస్ ఎస్ జి ప్రాంగణం పండుగగా కలకాల లాడింది

## సెలబ్రిటీస్. రక్షాబంధనం భైంసాలో ఘనంగా ముధోల్ ఎమ్మెల్యే పుట్టినరోజు సంబరాలు.



**ముధోల్ మహా న్యూస్ తెలుగు దినపత్రిక ప్రతినిధి కత్తి దశరథ్ భైంసా** పట్టణంలో ఎస్ ఎస్ జి ఫ్యాక్టరీ ప్రాంగణంలో రక్షాబంధన్ వేడుకలను అత్యంత వేడుకగా నిర్వహించారు ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా హాజరైన ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ కు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి సంప్రదాయం బద్ధంగా రాఖీలు కట్టారు తమ అభిమాన నేత ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ శుభకాంక్షలు తెలిపారు ఆడపడుచులు చూపిన ప్రేమాభిమానాలను ఎమ్మెల్యే మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు . తులాభారంతో అభిమానం.. రక్తదానంతో ఆదర్శంగా అదే వేదికపై ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ జన్మదిన వేడుకలను బిజెపి శ్రేణులు అట్టాసంగా జరిపారు అభిమాన నాయకుడు పై ఉన్న మమకారాన్ని చాటుకుంటూ కార్యకర్తలు ఎమ్మెల్యేకు లడ్డులతో తులాభారం నిర్వహించి కేక్ కట్ చేశారు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను చాటుతూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు అత్యవసర సమయంలో బాధితులకు రక్త కొరత రాకూడదని ఉద్దేశంతో పలువురు నాయకులు కార్యకర్తలు బిజెపి పట్టణ మండల నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలు పాల్గొనడంతో ఎస్ ఎస్ జి ప్రాంగణం పండుగగా కలకాల లాడింది

## ఘనంగా మీూా రామారావు పటేల్ గారి పుట్టినరోజు వేడుకలు:





**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక ముధోల్ మండల ప్రతినిధి,కత్తి దశరథ్. తేదీ 28-08-2026**.నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలో ముధోల్ శాసన సభ్యులు శ్రీ పవర్ రామారావు పటేల్ గారి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు , నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్త దానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గన్నోర గ్రామ సర్పంచ్ అప్పల రాజు,ఉప సర్పంచ్ చిన్నారెడ్డి , జుఇ వీుజ లక్ష్మీనారాయణ ,సీనియర్ నాయకులు సామ నర్సారెడ్డి,అధిగం పోతన్న,కత్తి దశరథ్,బాబేష్,అప్పల గంగారెడ్డి ,సామ సాయారెడ్డి,గంజి రాజేందర్,సంపత్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551